



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

సోమవారం , 18 ఆగస్టు 2025

పేజీలు 9




సెలవు దినంలో ఫైళ్లు తిరిగేసిన అధికారి

# ఇవేమి 'పవర్' విధులు!?



- "మేజర్ న్యూస్" ఆరా తీస్తే లోపల గుడి వెనుక నాసామి
- పాతూరు పవర్ ఆఫీస్ కొందరు సిబ్బంది వ్యవహారంపై విమర్శలు
- జిల్లా అధికారులు దృష్టి పెట్టాలంటున్న ఉద్యోగులు



అనంతపురం టౌన్, మేజర్ న్యూస్

నిర్దేశించిన జీవోల ప్రకారం ఉద్యోగులు విధులు నిర్వహిస్తేచాలు. ఏ ప్రభుత్వమైనా అదే చెబుతుంది. ఎంతటి పని భారం ఉన్నా సెలవు దినాల్లో వచ్చి పని చేయాల్సిన అవసరం లేదని కూడా చెబుతుంది. అయితే ఓ ఉద్యోగి అది కూడా పాతూరు పవర్ ఆఫీస్‌లో వేళ కానీ వేళలో విధులు నిర్వహిస్తున్నాడట.

ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు లేకున్నప్పటికీ కార్యాలయానికి వెళ్లి ఓ గది తలుపులు తీసి చక చక ఫైలు తిరిగేస్తూ ఫోన్లో మాట్లాడుతున్న దృశ్యాలు "మేజర్ న్యూస్" కంటపడ్డాయి. ఇదే విషయంపై సంబంధిత ఉద్యోగిని వివరణ కోరగా మాట తలబడుతూ అక్కడినుండి జారుకోవడం విశేషం. అయితే ఈ సంఘటన సంబంధించి "మేజర్ న్యూస్ " మరింత లోతుగా విచారణ చేయగా అంతకుమునుపే ఆ ఉద్యోగితో

మిగతా 4లో



ఉగ్రవాద మద్దతుదారులపై

## కఠిన చర్యలు తప్పవు

**ప్రశాంతతను చెడగొట్టే కుట్రలను సహించే ప్రసక్తి ఉండదు : మంత్రి సత్యకుమార్ యాదవ్**

శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ఉగ్రవాద మద్దతు దారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంతతను చెడగొట్టే కుట్రలను సహించబోయే ప్రసక్తి ఉండదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద అనుమానితుల అరెస్టు ఘటనపై రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పై విధంగా స్పందించారు. విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కేంద్ర నిఘా సంస్థల ఆధారాలు, స్థానిక పోలీసుల అప్రమత్తతతో ఈ అరెస్టులు జరిగినట్టు తెలిపారు. ఉగ్రవాద సంబంధాలున్న అనుమానితుడి అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కుట్ర కోణం ఉన్న అవకాశాన్ని విస్మరించలేమని పేర్కొంటూ, ధర్మవరంలో ప్రశాంతతను చెడగొట్టే అలజడులు

మిగతా 2లో




# అనంతలో దారుణం..

**భార్యను కడ తేర్చిన భర్త**

**అదనపు కట్నం కోసమే హత్య జరిగినట్లు పోలీసు విచారణలో వెల్లడి**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.

అనంతపురం నగరంలోని మున్నా నగర్ లో నివాసముండే తస్లీమా(25) రోషన్ల(27)కు జనవరి 12వ తేదీ వివాహమైంది. గతంలో వీరిద్దరికీ తస్లీమాకు మొదటి భర్తతో, గొడవల కారణంగా విడాకులు తీసుకుంది. రోషన్ కూడా తన మొదటి భార్యతో, గొడవల కారణంగా విడాకులు తీసుకున్నాడు. ఇలా వీరిద్దరూ ఒకరినొకరు మొదటి కాపురం విఫలం కావడంతో

మిగతా 2లో

ఏళ్లు గడుస్తున్నా హీరేహాళ్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు

# పూర్తయ్యేది ఎన్నడు సారూ??

**పాఠశాల ఆవరణలోనే కింద కూర్చునే బోధనలు వింటున్న విద్యార్థులు**

**విద్యాశాఖ అధికారులు తీరు శోచనీయమంటున్నా విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణ**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : సంవత్సరాలు గడుస్తున్న ఉన్నత పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణాలు బేస్మెంట్ దశలోనే ఉండిపోయాయి.. వివరాల్లోకి వెళితే హీరేహాళ్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణాలకు అప్పటి ప్రభుత్వం 2020 - 2021 నాబార్డ్ నిధుల కింద రూ. 1.60 కోట్లు కేటాయించారు.. అయితే ఏళ్లు గడుస్తున్నా అదనపు గదులు భవన నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వంలోనైనా ముందుకు సాగేనా అంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ఆశలు పెట్టుకున్నారు.. పాఠశాలలో దాదాపు 1200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.. మొత్తం పాఠశాలలో 24 గదులు ఉండగా, అందులో 17 గదులు స్టోర్, ఇతర సామాగ్రి కోసం మాత్రమే వాడుకంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గదుల కొరత ఉన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో ని ఆరుబయట చెట్ల కిందనే ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు.. కనీసం ఆరు సంవత్సరాలు పూర్తయిన పాఠశాల అదనపు గదుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ ప్రాంతం కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉండడంతో దిక్కు దివాలా లేకుండా పోయిందంటూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు..

మిగతా 2లో




# తప్పుడూ ఇంజనీర్.!

ఎక్కడ పనిచేస్తే.. అక్కడ మహిళలపై లైంగిక వేధింపులు

- ⏮ ఫైలు టేబుల్ పైకి పోతే.. పైసలు ఇవ్వాల్సిందే..
- ⏮ పనిచేసిన చోటల్లా.. పలువురిని ఆర్థిక దోపిడీ
- ⏮ మద్యానికి బానిసై నగర పాలక పరువు బజారుకీ
- ⏮ ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలంటున్నా బాధితులు

అనంతపురం, మేజర్ న్యూస్:

ఆయన పెద్దగా చదువుకోలేదు. ప్రభుత్వ కొలువు కూడా స్వతహాగా రాలేదు. తల్లి దయ తలిచితే ( విఆర్ఎస్) ఆమె చాటున ఉద్యోగం పొందాడు.

మిగతా 4లో

# పూర్తయ్యేది ఎన్నడు సారూ??

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో అయినా ముందుకు సాగుతుందన్న ఆశలు ఆవిరి అయిపోతున్నట్లు తెలుస్తోంది.. కనీస వసతులు గదుల కొరత ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యారంటూ విద్యార్థుల పాలిట యమపాశంగా గదుల కొరత నిర్మాణం జరుగుతోందంటూ మండల కేంద్రంలో పలువురు విమర్శిస్తున్నారు.. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుని పాఠశాల గదుల నిర్మాణం ముందుకు సాగేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# అనంతలో దారుణం..

▸▸ మొదటి పేజీ తరువాయి

బంధువులు విచారణ చేసి ఇద్దరూ కలిసి ఉండాలని కొత్తబంధు త్వంగా మీరు వివాహం చేసుకున్నారు. అయితే బంధువుల ప్రోత్బలంతో ఇద్దరు వివాహం చేసుకొని, సంతూరూ. ధర్మవరం నుంచి అనంతపురానికి కాపురాన్ని మార్చు కుని మున్నా నగర్ లో కాపురం పెట్టుకు న్నారు. అనంతపురం చేరిన ఆరు నెలల నుంచి ఇద్దరికీ గొడవలు ప్రతిరోజు ఎదురవుతున్నాయి. ఆగస్టు 15వ తేదీ గొడవ ముదిరి గాలివానగా మారింది. రోషన్ తన తెలివితేటలతో 20.టాబ్లెట్లను పొడిగా మార్చి తీవ్రంగా తస్లీమాను కొట్టి ఆ నీటిని తాగించాడు. అనంతరం తస్లీమా అపస్మార్క్ స్థితిలోకి వెళ్లిపోయింది. స్థానికంగా ఉన్నవారు చూసి ఆసుపత్రికి తరలించారు. బంధువులకు ఈ విషయం తెలియడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఆగస్టు 16వ తేదీ కొనవూపిరితో ఉన్న తస్లీమా పోలీసులకు తనను అదనపు కట్నం కోసం ప్రతిరోజు రోషన్ కొడుతున్నాడని తనకు మాత్రలు కలిపిన నీటిని తాగించాడని కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ చనిపోయింది. మరణ వాంగ్మూలాన్ని తీసుకున్న వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి రోషిన్ను అదుపులోకి తీసుకున్నారు. రోషను వారి తల్లిదండ్రులు బంధువులు మొత్తం ఐదు మంది పై కేసు నమోదు చేశారు నిన్నటి దినం రోషన్ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వన్టౌన్ సిఐ శ్రీనివాసులు తెలియజేశారు.

## సిపిఐ నూతన జిల్లా కార్యవర్గానికి ఘనంగా సత్కారం

### పూలమాలలు వేసి అభినందనలు తెలిపిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఇటీవల ఎన్నికైన సిపిఐ జిల్లా నూతన కార్యవర్గం సభ్యులు గతంలో ఏఐ ఎస్ఎఫ్‌లో పనిచేసి, ఇప్పటివరకు ప్రజల పక్షాన పోరాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గంలో చోటు దక్కించుకోవడం హర్షనీయ మని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి తగ్గుపర్తి చందు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం జరిగిన కామ్రేడ్ శివన్న సంస్మర ణ సభకు హాజరైన సిపిఐ నూతన కార్యవర్గాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు అభినందించారు. కొత్తగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాళ్యం నారాయణ స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జునను శాలువతో పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యవర్గాన్ని, సీనియర్ నాయకుల సలహాలు సూచనలతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు రాజు, రాజేష్, లాలు స్వామి, ప్రమోద్, ఎల్లప్ప, కార్తీక్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు ఎస్ఐ లోకేష్ కుమార్ కు సన్మానం

### శుభాకాంక్షలు తెలియజేసిన కంబదూరు మండల డీలర్లు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలానికి ఇటీవల ఎస్ఐ గా బాధ్యతలను స్వీకరించిన లోకేష్ కుమార్ కు కంబదూరు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ ఆధ్వర్యంలో ఆదివారం దుశ్శాలువ కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కంబదూరు మండల డీలర్లు డిష్ శీన, మల్లీ, తిప్పేస్వామి, రవి, మారుతి, రుద్రప్ప, విజి, చంద్రశేఖర్, అంజి, గంగాధర, తదితరులు కలిసి నూతన ఎస్ఐకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు. మండల డీలర్ల అధ్యక్షుడు మెకానిక్ రఫీ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎస్సై లోకేష్ కుమార్ ను కోరారు.

# కామ్రేడ్ శివన్న సేవలు మరువలేనివి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సమ, సమాజ స్థాపన కోసం, తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన కామ్రేడ్ శివన్న సేవలు మరువలేనివని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ శివన్న సంస్మరణ సభ తాలూకా కార్యదర్శి మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి పాల్గొన్నారు.కామ్రేడ్ శివన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ శివన్న మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం మరియు రైతాంగ సమస్యలపై అలుపెరుగని ఎన్నో పోరాటాలు కామ్రేడ్ శివన్న నిర్వహించారని వారు తెలిపారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలో సిపిఐ పార్టీని బలోపేతం చేయడంలో శివన్న కృషి మరువలేనిది అన్నారు. పార్టీలకి అతీతంగా అందరితో స్నేహ సంబంధాలను పెంపొందించుకున్న వ్యక్తి కామ్రేడ్ శివన్న అని పేర్కొన్నారు. ఉరవకొండ పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహించారని తెలిపారు. నియోజకవర్గంలో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి, చాయాపురం రంగన్న, కోటిరెడ్డి నాయకత్వంలో జరిగిన అనేక పోరాటాలలో ఆయన కలిసి పనిచేశారని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి మాట్లాడుతూ నిత్యం రైతు, కార్మిక సమస్యలపై ఆయన తన గలాన్ని వినిపిస్తూ వచ్చారని పేర్కొన్నారు. శివన్న యొక్క ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇంకా ఈ సంస్మరణ సభలో మాజీ కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాకెట్ల అశోక్ కుమార్, రైతు సంఘం నాయకులు వెంకటేశులు, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు చెన్నారాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున, శివన్న యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ శివన్న సోదరుడు బసవరాజు, కుమారుడు పురుషోత్తం, కూతురు నాగవేణి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ధనుంజయ, సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం నాయకులు రమణ, నాగేంద్ర, రసూల్, సుల్తాన్, బండయ్య, మల రాముడు, అశేన్ భాష హనుమంతు, నారాయణమ్మ, విద్యార్థి సంఘం నాయకులు చందు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్ టౌన్ పరిధిలో ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కేసుల నమోదు చేశారు విజువల్ పోలీసింగ్ నిర్వహించారు ట్రిబుల్ రైడింగ్ వెళ్తున్న వారిపై ఆపి జాగ్రత్తలు చెప్పారు. వేగంగా వెళుతున్న యువతను ఆపి వారికి ట్రాఫిక్ నిలబందనలు తెలియజేశారు వేగంగా వెళ్లరాదని ప్రమాదాలను తెచ్చుకోవద్దని వారికి హెచ్చరించారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో కన్నయ్య వేషధారణలో రియాన్ష్ మిహిరాన్



గార్లదిన్నె మేజర్ న్యూస్: కృష్ణాష్టమి రోజు చిన్న పిల్లల సందడి అంతా ఇంత కాదు, ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నవాళ్లు తమ బిడ్డలను కన్నయ్య వేషధారణతో అలంకరించి మురిసిపోతారు. ఇదే నేపథ్యంలో బెల్జియంలో జానగాని భరద్వాజ్ , శ్వేత దంపతుల కుమారుడు రియాన్ష్ మిహిరాన్ కు కృష్ణుడు వేషధారణ వేసి బెల్జియం దేశంలో సందడి చేశారు. ఆ వేషధారణలో ఉన్న తమ బిడ్డని తల్లిదండ్రులు చూసి మురిసిపోయారు. మన పండగలను సంస్కృతి సాంప్రదాయాలను ఇతర దేశాలలో కూడా తెలియజేయాలని ఈ వేషధారణతో చూపారు.

## ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు తప్పవు

▸▸ మొదటి పేజీ తరువాయి

సృష్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం శాంతియుత పట్టణం. ఇక్కడ సామాజిక సౌహార్దాన్ని భంగపరచే యత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాద మద్దతుదారులపై ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటూనే ఉన్నారన్నారు . ఈ ఘటనపై మరిన్ని వివరాలు అధికారిక నిఘా సంస్థల నివేదికల ద్వారా త్వరలో వెలుగులోకి వస్తాయి. అప్పటి వరకు ఊహాగానాలకు లొంగకుండా, సహనంతో ఉండాలని అందరినీ కోరుతున్నాను. అంతేకాక, ధర్మవరం తో పాటు రాష్ట్ర ప్రజల భద్రత, సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణాన్ని కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మంత్రి యాదవ్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్, నాయకులు సాకే ఓబులేసు గొట్లూరు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్టర్ సంఘాలను కూడా చర్చలకు పిలవాలి..

### ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కా రం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 20 న గుర్తింపు ఉన్న ఉద్యోగ సంఘాలతో మాత్ర మే కాకుండా రిజిస్టర్డ్ సంఘాలతో కూడా సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 120 ఆర్థికపరమైన, 105 ఆర్థికేతర ఉద్యోగ సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఈ సమస్యలపై చర్చించడానికి ఉద్యోగ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు 11వ పే రివిజన్ కమిషన్ వర్తింపు, కరువు భత్యం, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్స్, పిఎఫ్ లోన్లు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, అమరావతి సచివాలయ ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింప చేయడం తదితర ఆర్థికపరమైన డిమాండ్లు సాధించడంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు విఫలం అయ్యాయని విమర్శించారు. గతంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు ఉద్యోగుల సమస్యలపై స్పందించకుండా ప్రభుత్వానికి భజన సంఘాలుగా వ్యవహరించడం జరిగిందని విమర్శించారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కావాలంటే గుర్తింపు పొందిన సంఘాలు, రిజిస్టర్ సంఘాలతో చర్చలు జరపాలని నల్లపల్లి విజయ భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. టీచర్ల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు పొందిన సంఘాలనే కాకుండా రిజిస్టర్డ్ సంఘాలతో చర్చించడం వల్ల చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వస్తే ఉద్యోగుల సమస్యలు నెరవేరుతాయనే నమ్మకం తో ఉన్నారని, ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికమ్మను ఘనంగా సత్కరించిన వైసీపీ నాయకులు జంగం చందు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురం లో వైసీపీ నాయకులు జంగం చందు ఆహ్వానం మేరకు లక్ష్మీపురంలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపికమ్మ స్వీకరించారు. ఈ సందర్భంగా చందు కుటుంబ సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ లు నరసింహులు, శబరీష్ రెడ్డి, నాయకులు ఎరుకుల శంకర, వాల్మీకి వెంకటేష్, మనోజ్ గౌడ్, హనుమంతప్ప, సీన, నారాయణప్ప, పులకుంట వలి, కురుబ హరి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ఎందుకీ హైరానా?

## రైతుల అవగాహన రాహిత్యమా, ప్రభుత్వాల వైఫల్యమా - ప్రత్యామ్నాయం లేదా?

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** భారతీయ వ్యవసాయ రంగాన్ని నేటికీ తీవ్రంగా వేధిస్తున్న సమస్య యూరియా కొరత. ప్రతి సారి సీజన్ వచ్చిందంటే చాలు రైతులు ఎరువుల దుకాణాల ముందు, వ్యవసాయ సహకార కేంద్రాల ముందు కిలోమీటర్ల మేర క్యూలో నిలబడి, రాత్రంతా మెలకువలగా ఉండి యూరియా కోసం పడిగాపులు కాసే పరిస్థితి, ఇది ఇప్పటి సమస్య కాదు ప్రతి సారి పునరావృతం అయ్యే పరిస్థితి. ఇది కేవలం రైతుల సమస్య మాత్రమే కాదు, దేశ ఆహార భద్రతకు, ఆర్థిక స్థితిగతులకు, పర్యావరణానికి పెనుముప్పుగా పరిగణించబడే సమస్యగా మారింది. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే భూమిలో జీవ కణాలను క్షీణింపజేసే, మట్టిని నిస్సారంగా మార్చి నీటిని కలుషితం చేసి, గాలిని విషపూరితం చేసే యూరియాకి ఎందుకంత డిమాండ్? ఇది రైతు అవగాహన లోపమా? లేక ప్రభుత్వాల విధాన వైఫల్యమా?

### యూరియాకు అంత డిమాండ్ ఎందుకు?

భారతదేశంలో యూరియా వినియోగం ఏటా 350 లక్షల టన్నులకుపైగా ఉంది. అందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ముందువరుసలో ఉన్నాయి. రైతుల దృష్టిలో యూరియా లేకుండా వ్యవసాయం సాగదనే అపోహ బలంగా పాతుకుపోయింది. దీనికి ముఖ్య కారణాలు. యూరియా సబ్సిడీ వల్ల చాలా చౌకగా లభించడం.సులభంగా దొరకడం.పంట పచ్చగా మెరిసేలా “తక్షణ ప్రభావం” చూపడం వంటివి రైతుకు యూరియా వైపు ఆసక్తి చూపేలా చేస్తున్నాయి,అయితే శాస్త్రీయంగా చూస్తే రైతు వేసిన యూరియాలో కేవలం 35-40% మాత్రమే మొక్కలు గ్రహిస్తాయి. మిగతాది గాలిలో ఆవిరైపోయి గాలికాలుష్యానికి కారణమవు తుంది. లేదా భూగర్భ జలాల్లో కలసి నీటిని కలుషితం చేస్తుంది. దీని ఫలితంగా భూమి సారం తగ్గిపోవడం,పంట నాణ్యత క్షీణించడం,గ్రీన్‌హౌస్ గ్యాస్‌ల ఉద్గారం పెరగడం వంటివి జరుగుతాయి.

భూగర్భ జలాల్లో నైట్రేట్ పెరగడం వలన పిల్లల్లో బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి ఆరోగ్య సమస్యలు రావడం కూడా జరుగుతుంది .

**రైతుల అవగాహన రాహిత్యం:** రైతులలో ఒక తప్పుడు అపోహ బలంగా పాతుకుపోయింది ఎక్కువ యూరియా వాడితే ఎక్కువ దిగుబడి వస్తుందని

కానీ వాస్తవం ఏమిటంటే.. యూరియా అధిక మోతాదు వాడటం వల్ల మొక్కలు బలహీనంగా మారుతాయి,చీడపీడల బెడద పెరుగుతుంది, మార్కెట్‌లో పంట నాణ్యత తగ్గుతుంది. సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన లేక రైతులు యూరియాపైనే ఆధారపడుతున్నారు. ఇది దీర్ఘకాలంలో రైతుకూ, పుడమికీ హానిని కలుగ చేస్తుంది.

**ప్రభుత్వాల వైఫల్యం :** యూరియా సమస్యలో రైతు తప్పు ఒక్కటే కాదు. ప్రభుత్వాల తప్పిదాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

**సబ్సిడీ అసమతౌల్యం:** యూరియాకు భారీ సబ్సిడీ ఇచ్చి క డి ఏ పి, యం ఓ పి, మైక్రో న్యూట్రియంట్స్ వంటి సబ్సిడీ ఇవ్వకపోవడం

**అవగాహన లోపం:** సంతులిత ఎరువుల వాడకం గురించి రైతులకు




అవగాహన కల్పించడంలో విఫలం కావడం

**ప్లానింగ్ లోపం:** ప్రతి సీజన్‌లో యూరియా కొరత ఉంటుందని ముందుగానే తెలిసినా సరైన చర్యలు తీసుకోలేకపోవడం.

**రాజకీయ ప్రయోజనం:** యూరియా సబ్సిడీని ఓట్ల కోసం వాడుకోవడం, దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రణాళిక చేయకపోవడం

ప్రతి ఏడాది ప్రభుత్వం యూరియా సబ్సిడీ కోసం 1.5%-%2 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఈ డబ్బు రైతు శిక్షణ, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహానికి వెచ్చిస్తే దేశం సుస్థిర వ్యవసాయ దిశగా ముందడుగు వేస్తుంది.

**యూరియాకు ప్రత్యామ్నాయాలు.. :**నానో యూరియా ఒక్క లీటర్ నానో యూరియా నలభై ఐదు కేజీల యూరియా బస్తాకు సమానం. దీని ద్వారా రవాణా, నిల్వ సమస్యలు తగ్గుతాయి.

ఖర్చు తక్కువ, ఫలితం మెరుగ్గా ఉంటుంది.

**జీవ ఎరువులు :** అజటోబాక్టర్, ఫాస్ఫరస్ సొల్యూబుల్ బ్యాక్టీరియా, మైకోరైజా, ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటివి వాడటం వలన

నేల సారం పెరిగి, పంట నాణ్యత మెరుగవుతుంది.

**సేంద్రియ ఎరువులు :** గోమూత్రం, గో ఆధారిత ఎరువులు, వర్మీ కంపోస్ట్, బయో మాన్యూర్స్.నేలలో సేంద్రియ పదార్థం పెంచి దీర్ఘకాలిక సారాన్ని నిలబెడతాయి.

**ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ :** రసాయన, జీవ, సేంద్రియ ఎరువులను సమతుల్యంగా వాడితేనే సుస్థిర వ్యవసాయం సాధ్యం.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చాలా మంది రైతులు నానో యూరియా, జీవ ఎరువులు వాడి మెరుగైన ఫలితాలు పొందుతున్నారు.

**..భవిష్యత్ తరాల కోసం బాధ్యతగా ఉండడం అవసరం:** ప్రతి సీజన్ లో యూరియా కోసం క్యూల్లో నిలబడటం రైతు సమస్యకు పరిష్కారం కాదు. రైతు దృష్టిలో ఎక్కువ యూరియా ఎక్కువ దిగుబడి అనే అపోహను పోగొట్టాలి. ప్రభుత్వాలు యూరియా సబ్సిడీని క్రమంగా తగ్గించి, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలి. యూరియా సమస్య రైతు సమస్య మాత్రమే కాదు, భూమి, పంట, పర్యావరణం, భవిష్యత్ తరాల ఆరోగ్య సమస్య కూడా. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందించాలంటే రైతులు ప్రభుత్వం, వినియోగదారులందరూ కలిసి జీవ, సేంద్రియ వ్యవసాయ దిశగా అడుగులు వేయాలి. ఇది కేవలం అవసరం మాత్రమే కాదు భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవితానికి అందరి బాధ్యత.

# పేద కుటుంబానికి నిత్యవసరాలు.. రూ.10 వేల ఆర్థిక సహాయం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్.ఎస్. నిర్మలమురళి, ఉపాధ్యక్షుడు చిరంజీవి కవీన్ ఆదిత్య చేతుల మీదుగా పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. నగర శివారులోని రాజేశ్వరి అనే వృద్ధ మహిళ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించి నిర్మలమురళి వారి నివాసంలో చేయూతను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు శ్రీలక్ష్మి, ఆర్ శ్రీనివాసులు, డీజీఎం హుబ్లీ ఎయిర్ పోర్ట్ వారు సాకారం అందించారన్నారు. అలాగే సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ ఈ కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం నగదు అందించారు. అవసరంలోనూ ఆపదలోన ఉన్నవారికి ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బేలోడు గ్రామం వద్ద ద్విచక్ర వాహనం ఢీకొని బాలుడు మృతి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనం బాలున్ని ఢీకొన్న ఘటనలో బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన గుమ్మగట్ట మండలంలోని బేలోడు గ్రామం వద్ద ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బేలోడు గ్రామానికి చెందిన వీరాంజనేయులు కుమారుడు 5 ఏళ్ల కార్తీక్ రోడ్డు దాటుతుండగా అదేగ్రామానికి చెందిన చంద్రశేఖర్ వ్యక్తి బైక్ పై రంగచేడు గ్రామం నుంచి వస్తూ ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. హుటాహుటిన రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కొత్త కమిటీ ఎన్నిక



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక ఆర్ బీ అతిథి గృహం వద్ద ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ ఆద్వర్యంలో 13మందితో కమిటీను ఎన్నుకోవడం జరిగింది. మున్సిపల్ యూనియన్ అధ్యక్షురాలిగా దుర్గమ్మను కార్యదర్శిగా వన్నూరుస్వామి, ట్రేజరర్ గా జె.రామాంజినేయులు ను, ఉపాధ్యక్షులుగా తిమ్మప్ప, రమణ, సహాయ కార్యదర్శులుగా నటరాజ్, శివ కుమార్ లను, మరో ఆరుమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీను అమలు చేయాలని, స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కమిటీ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అలివేలమ్మ, ఎల్లక్క, సరస్వతి, ప్రకాష్, జె వన్నూరుస్వామి, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులను సన్మానించిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఏపీ యూడబ్ల్యూజే 69వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా రాయదుర్గ పట్టణంలో సీనియర్ పాత్రికేయులకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కనేకల్ మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కోరి గోవర్ధన్ నీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ గౌరవాధ్యక్షులు భోగేశ్వర రెడ్డి చలపతి సెలవా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చాలా ఏండ్లుగా పాత్రికేయ రంగంలో సేవలందించిన కోరి గోవర్ధన కి మెమొంట్ అందించారు అనంతరం పాత్రికేయ పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది రిస్క్ తో కూడినది నేటి సమాజంలో విలువలు మరియు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా నిలబడి తమ వంతు సేవలందించిన జర్నలిస్టులకు అండగా ఉంటామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విలేకరులను ఆనగ తొక్కి తెలుగుదేశం ఆయాంలో విలేకరుల అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ వివిధ పథకాలను రద్దు చేసిందన్నారు. నిలిపివేసిన సంక్షేమ పథకాలన్నీ ఏపీ డబ్ల్యూ పెద్దలతో కానీ సీఎం చంద్రబాబు నాయుడుతో కానీ సంప్రదింపులు జరిపి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ జర్నలిస్టులు శోభన్ బాబు, రాప ప్రకాష్, అయూబ్, అబ్దుల్, రావు, ఉదయ్ కుమార్, సలీం, ప్రదీప్ రెడ్డి, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం తాడిపత్రి శాసనసభ్యులు జెసిఅస్మిత్ రెడ్డి సందర్శించి, ఆసుపత్రిలో జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. త్వరగతిన పనులు పూర్తి చేయాలని గుత్తేదారునికి ఆదేశించారు. పనులు పూర్తయిన అనంతరం ఆసుపత్రి ప్రాంగణమును పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యర్థ వస్తువులు, సమయం అయిపోయిన ఔషధాలను ఎప్పటికప్పుడు ఒక గదిలో ఉంచాలని సూచించారు. ఆసుపత్రిలో పనులు జరుగుతున్న సమయంలో విలువైన వైద్య పరికరాలు భద్రపరచాలని, లక్షలు విలువైన పరికరాలు దుమ్ము దూళితో పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు. అనంతరం అసంపూర్తిగా నిలిచిన వైద్యశాలను పరిశీలించి గతంలో ఎంత మేరకు నిధులు విడుదలయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధర్నాను జయప్రదం చేయండి

## బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి చిందనూరు నాగరాజు పిలుపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం (18వ తేదీ) జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద చేపడుతున్న ధర్నాను జయప్రదం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లా కేంద్రాల్లో ధర్నాను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నేటి ఉదయం 10 గంటలకు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. పోరాడితేనే హక్కుల సాధన సాధ్యపడుతుందని ఆయన అన్నారు. కావున బీఎస్పీ చేపట్టిన ఈ ధర్నాలో బీసీ కులాలకు చెందిన ప్రజలంతా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.





## ఇవేమీ “పవర్” విధులు!?

మొదటి పేజీ తరువాయి

పాటు మరికొందరు కార్యాలయంలోని ఆ గదికి వెళ్లి మద్యం సేవించి, ఓ మహిళ కాని మహిళతో చిందు లు వేశారని తెలిసింది. ఆ వీడియోలను కూడా “మేజర్ న్యూస్” కార్యాలయానికి స్థానికంగా ఉన్న కొందరు పంపుతామని తెలియజేయడం విశేషం. అయితే ఆ ఉద్యోగి అక్కడ సక్రమమైన పనులు చేస్తున్నాడా, వేళకాని వేళలో తప్పుడు పనులు చేస్తున్నాడా అన్నది ఉన్నతాధికారులే విచారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పాతూరు పవర్ ఆఫీస్‌లో అది కూడా సెలవు దినంలో ఇలాంటివి మరిన్ని నిత్య కృత్యంగా సాగిపోతున్నాయ ని, వాటన్నింటినీ కూడా “మేజర్ న్యూస్” మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.





# వరుస దొంగతనాలతో హడలిపోతున్న పురం ప్రజలు

పట్టణంలోనే టీచర్స్ కాలనీ లో మహబూబ్ బాషా అనే వ్యక్తికి చెందిన ఇంటిలో శనివారం రాత్రి ఎవరు లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి , ఇనుప కిటికీల కంబి లను లాగి ఇంటిలోకి చొరబడి బీరువా లో ఉన్న రెండు లక్షల రూపాయలు నగదును దోచుకెళ్ళినట్లు ఇంటి యజమాని మహబూబ్ బాషా ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. అంతే కాకుండా ఆర్టీసీ కాలనీ విద్యానగర్‌లో పలు ప్రాంతాల్లో పగటిపూట దొంగలు తాళం వేసిన ఇండ్లను చూసుకొని రాత్రికి రాత్రే ఆ ఇంటిలోకి చొరబడి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు నగదును దోచుకెళ్తున్నారు.



హిందూపురం మేజర్ న్యూస్: రాత్రి వేళలో గస్తీ తిరగాల్సిన ‘పోలీసులు తూతూ మంత్రంగా తిరిగి హాయిగా నిద్రపోతున్నట్లు తెలు స్తుంది. ఎందుకంటే తరచూ దొంగతనాలు జరిగినప్పుడు కూడా పోలీసులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. విద్యానగర్ టీచర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసా లకు రక్షణ కరువైందని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల పట్టణంలో తరచు దొంగతనాలు జరుగుతున్నప్పటికీ పోలీసులలో ఏమాత్రం చలనం రాలేదు. ఇది గమనిస్తున్న దొంగలు పెట్రేగి పోతున్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా కర్ణా టక పోలీసులు తరచూ హిందూపురం బంగారు షాపులపై దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు రికవరీ చేసుకుపోతున్నట్లు తెలుస్తుంది. హిందూపురంలో బంగారు వ్యాపారులకు దొంగ బంగారం మంచి వ్యాపారంగా మారిందని చర్చనీయాంశం అయినప్పటికీ సంబంధిత అధికారులకు ఏమాత్రం సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఇక్కడ బంగారు వ్యాపారస్తులు మరో కొత్త వ్యాపార కోణం గా మార్చుకున్నారు. అది ఎలాగంటే దొంగ తెచ్చిన దొంగ బంగారమును కొనుగోలు చేయకుండా తక్కువ ధరకే తనకా పెట్టుకుంటున్నట్లు మరో కొత్త రకమైన వ్యాపారానికి తెర లేపినట్లు కర్ణాటక పోలీసులు చెబుతున్నారు. ఇటీవల ఓ బంగారు షాప్ లో కర్ణాటక పోలీసులు 500 గ్రాములు బంగారం రికవరీ చేసుకుని వెళ్లినట్లు తెలుస్తుంది. ఆ బంగారం దొంగ మా వద్ద తాకట్టు పెట్టారని ఆ బంగారాన్ని రికవరీ చేసుకుని వెళ్లారని బంగారు వ్యాపారస్తులు బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం

## ఔరా.. బుగ్గ నరసింహ ...

### ఒకే రోజు పదేకరాల వేరుశనగలో దంతిగుంటకులు పూర్తి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని ఇంద్రావతి గ్రామానికి చెందిన రైతు చాకలి బుగ్గ నరసింహ తన రెండు ఎడ్లతో అదే గ్రామ రైతు మల్లెల మల్లికార్జున పదేకరాల సొంత వేరుశనగ పొలంలో ఒకే రోజు దంతి గుంటగల సేద్యం పూర్తిచేసి అందరి చేత ఔరా అనిపించుకున్నాడు. సుమారు నాలుగు రోజుల్లో చేయాల్సిన సేద్యాన్ని, ఒకే రోజు పూర్తిచేసిన బుగ్గ నరసింహ ఊరందరి చేత శభాష్ అనిపించుకున్నారు. సమాచారం తెలుసుకున్న రైతులు మాజీ గ్రామ సర్పంచు ఎర్రగుంట్ల వెంకటేశులు ఆధ్వర్యంలో ఆదివారం రైతు బుగ్గ నరసింహను అభినందించారు. ఎడ్ల పనితీరును మెచ్చి ఆనందం వ్యక్తం చేశారు. ఉదయాన్నే ఆరు గంటల సమయంలో సేద్యం మొదలెట్టి మధ్యాహ్నం రెండు గంటలకే పది ఎకరాల వేరుశనగ పొలంలో దంతి గుంటకలు పూర్తి చేయడం సామాన్యమైన విషయం కాదని, ఇలాంటివి చాలా అరుదని పలువురు రైతులు అన్నారు. రైతు చాకచక్యానికి, సేద్యంపై ఆయనకున్న మక్కువకు ఇది నిదర్శనం అని రైతులు బసవరాజు, కురుబ వెంకటేష్, మల్లెల మల్లికార్జున, కురుబ వన్నూరు స్వామి, కొట్టాలపల్లి దుర్గన్న, లత్తవరం సుంకన్న, ఉపేంద్ర, గురులింగ తదితరులు రైతు చాకలి బుగ్గ నరసింహులును ప్రశంసించి, మరోసారి అభినందించారు.

## రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణకు ఘన సన్మానం : మడకశిర యుటిఎఫ్.



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ను అదేవిధంగా మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్పును మడకశిర మండల యూటీఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూతన్న, మాలింగప్ప,జోగప్ప కలిసి వారికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూటీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి .నరసింహప్ప మాట్లాడుతూ, నిరంతర కృషి, పట్టుదల, అంకిత భావంతో తెదేపా పార్టీలో సుదీర్ఘంగా పనిచేసి, పార్టీకి విశిష్ట సేవలు అందించినందుకు “నాటి కండక్టరే నేటి కార్పొరేషన్ చైర్మన్” శ్రీ లక్ష్మీ నారాయణ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించడం హర్షించదగిన విషయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూడ్ల గిరియప్ప, నరసింహమూర్తి, మహంతేష్, దేవరాజు,ఈరన్న నరసింహారాజు, శివన్న, రంగనాథ్ పాల్గొన్నారు.





## తప్పుడూ ఇంజనీర్.!

మొదటి పేజీ తరువాయి

వాస్తవానికి అప్పట్లో ఆయనకు వచ్చిన ఉద్యోగం అటెండర్. అయితే మెకానికల్ డిప్లమా చదివినట్లుగా బాంబే కాలేజీలో చేరి హైదరాబాదులో ఎగ్జామ్ రాసి పాస్ అయ్యాడట. వినడానికి కాస్త ఇబ్బందికరంగా ఉన్నా అదే నిజమని ఆయన సర్టిఫికెట్లు చెబుతున్నాయి. ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది ఆయన సంపాదించిన విద్య ఏ పాటిదో. ఇదే కాదు సుమీ ఆ సర్టిఫికెట్ నే ఆధారంగా చేసుకుని ఏకంగా రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఫీట్టర్ నుండి అసిస్టెంట్ ఇంజనీర్ గా ఎదిగిపోయాడు. అది కూడా ఆ శాఖ ఉన్నతాధికారులు అంగీకరించకపోవడంతో న్యాయస్థానాన్నే బురిడీ కొట్టించి మరీ తీర్పును అనుకూలంగా చేసుకున్నాడని అదే ఇంజనీరింగ్ విభాగంలో చర్చ నడుస్తోంది. వాస్తవానికి ప్రభుత్వ జీవోలో ఫీట్టర్‌కు అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఇవ్వకూడదని, ట్యాప్ ఇన్స్పెక్టర్ కు అసిస్టెంట్ ఇంజనీర్ గా ఇవ్వాలని ఉన్నప్పటికీ ఈయన మాత్రం ఫీట్టర్ టూ అసిస్టెంట్ ఇంజనీర్ గా ఎదిగిపోయాడు. పనిచేసిన చోటల్లా పలువురిని ఆర్థిక దోపిడీ చేస్తూ తాగుడుతో పాటు పలు వ్యసనాలకు ఆ అధికారి బానిస కావడంతో ఆయన గతంలో పనిచేసిన ఆదోనితో పాటు అనంతపురంలో కూడా సొంత శాఖలోని ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బందితో డబ్బులు అరువుకు, చేతి బదులు తీసుకొని ఎగ్గొట్టడం ఒక ఎత్తు అయితే పనులు చేసే కాంట్రాక్టర్లతో ఫైలు ముందుకు నడవాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే. ఆయన టేబుల్ పైకి వచ్చే ప్రతి ఫైల్‌కు ముక్కు పిండి మరి రూ. వేలల్లో వసూలు చేస్తాడని కార్యాలయంలో కోడై కూస్తుంది. ఇది చాలాదన్నట్లుగా పనిచేసే తోటి మహిళ సిబ్బంది పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ పలుమార్లు చావు దెబ్బలు కూడా తిన్నాడని తెలిసింది. అప్పటికి ఆగని ఇతని వికృత చేష్టలు అనంత నగరపాలక లో కూడా కొనసాగించడం, పలువురు మహిళా కింది స్థాయి ఉద్యోగులు తల్లడిల్లిన అరణ్య రోదన ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఆయనతో సమానంగా పనిచేసే ఓ మహిళ ఇంజనీర్ పట్ల అసభ్యంగా మాట్లాడడమే కాకుండా పెళ్లి చేసుకోవాలని పెట్టిన వాట్సాప్ చాటింగ్ లు, అతని కుమారుడు బెదిరించిన చాటింగ్ లు ఒక్కొక్కటిగా వికృతి చేష్టలు వెలుగులోకి వస్తున్నాయి. ఇతనిపై నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఓ మహిళ అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు కూడా చేసిందనీ తెలిసింది. అయినా ఉన్నతాధికారులు అన్నీ తెలిసిన తప్పుడోడు అయినా ఈ అసిస్టెంట్ ఇంజనీర్ పై చర్యలకు ఎందుకో మరి వెనకడుగు వేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరా ఇంజనీర్ అని “మేజర్ న్యూస్” లోతుగా విచారణ చేయగా ఆదోనిలో ఫిట్టర్ గా, నగరపాలక సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్ గా ( ఓ వైసిపి కాంట్రాక్టర్ చొరవతో చేరుకుని) పనిచేస్తున్న విజయరాజు అని తెలిసింది. ఈయనకు సంబంధించిన మరింత సమాచారాన్ని “మేజర్ న్యూస్ ” మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.

## ఘనంగా శ్రీ కష్ణాష్టమి వేడుకలు



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని అరవింద నగర్ లో ఉన్న బ్రైట్ కిడ్స్ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో పాల్గొని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎన్ జయంతి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించుకునే పండుగనని తెలియజేశారు. శ్రీకృష్ణుని విశిష్టత గురించి వివరిస్తూ చిన్నారులకు ప్రత్యేకంగా శ్రీకృష్ణుని ఔన్నత్యాన్ని గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి ఉదయం నుంచి మంటపశుద్ధి, గంగ పూజ, గోమాత పూజ, అశ్వత నారాయణ పూజ, అభిషేకం, విగ్రహం మూలవిరాట్ కు క్షీరభిషేకం చేసారు.. అనంతరం మండల కేంద్రంలోని హీరేహాళ్ లో పురవీధుల్లో ట్రాక్టర్లో శ్రీకృష్ణుని ఉత్సవ మూర్తిని ఊరేగించారు.. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు..

## క్రీడాకారిణి జ్యోతికి రూ. 20వేలు ఆర్థిక సహాయం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: టేబుల్ టెన్నిస్ లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అనంతపురం జిల్లా చెందిన క్రీడాకారిని జ్యోతి కి రూ. 20,000 ఆర్థిక సాయం అందించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి రూ 10,000, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి రూ. 10,000 ఆర్థిక సాయం అందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని జ్యోతి కి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ డబ్ల్యూగా పదోన్నతి పై వెళ్తున్న దామోదర్ రెడ్డి కి ఘన సన్మానం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అనంతపురం డివిజన్ ఏఎస్ డబ్ల్యూ ఓ గా పనిచేస్తూ పదోన్నతి పై అన్నమయ్య జిల్లా డిఎస్ డబ్ల్యూఓ గా వెళున్న దామోదర్ రెడ్డికి ఆదివారం స్థానిక బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఏఎస్ డబ్ల్యూఓలు, వార్డెన్లు, సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఉద్యోగులు, నాలుగు తరగతి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామోదర్ రెడ్డి విధి నిర్వహణలో ఎక్కడ వివాదాలకు తావు లేకుండా ఉద్యోగులను, అటు పై అధికారులు అందరితోనూ సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. అలాంటి ఆయనకు జిల్లా అధికారిగా పదోన్నతులు రావడం హర్షనీయమని, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత పోస్టులకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డి ఎస్ డబ్ల్యూ దామోదర్ రెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ డబ్ల్యూఓలు రామ్మోహన్, శ్రీనివాసులు, నరసింహా రావు, రాము నాయక్, జిల్లా వార్డెన్ అసోసియేషన్ నాయకులు, వార్డెన్లు, పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా పల్లె ఉమా జయంతి వేడుకలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో స్వర్గీయ పల్లె ఉమా జయంతి వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది తో పాటుగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పల్లె ఉమా జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ అందజేశారు. తర్వాత అనంతపురం పట్టణం మారుతీనగర్ మూడవ క్రాస్ లో వున్న సురక్ష వృద్ధాశ్రమం దగ్గర వెళ్లి అక్కడ వున్న వృద్దులకు నిత్యావసర సరుకులు, బ్రెడ్, ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

### - మంత్రికి రాఖీ కట్టి సోదరభావం వ్యక్తం చేసిన మహిళలు

### - మహిళలే సమాజ శక్తి - మంత్రి సత్యకుమార్ యాదవ్

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి ఆదివారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి తెలుగు మహిళలు రాఖీలు కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. రాఖీ కట్టిన మహిళలు మాట్లాడుతూ, ధర్మవరం పట్టణం అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్న తీరు పట్ల తమకున్న గౌరవాన్ని తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా సోదరీమణులుగా తమపై రక్షణ, ఆదరణ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మహిళలే సమాజానికి శక్తి. తల్లులుగా, అక్కాచెల్లెళ్లుగా, గృహిణులుగా, వృత్తి నిపుణులుగా ప్రతి రంగంలోనూ మహిళలు సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారు. వారికి రక్షణ, గౌరవం కల్పించడం నా ముఖ్య బాధ్యత అని



పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో మహిళా సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు బీబీ, స్వర్ణలత పాల్గొన్నారు.

## పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కందికుంట

### - రైతాంగం పట్ల వైసీపీకి చిత్తశుద్ధి లేదు - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండ లంలోని చెర్లోపల్లి ప్రాజెక్టు ద్వారా ఆదివారం కృష్ణ జలాలను పుంగనూరు బ్రాంచ్ కెనాల్ తో కుప్పంకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గేటు ఎత్తి నీటిని విడుదల చేశారు. గంగమ్మకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పసుపు, కుంకుమ సమర్పించి కొబ్బరికాయ కొట్టి, జల హారతి ఇచ్చి అనంతరం నీటిని విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ రైతాంగం పట్ల వైసిపికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. టిడిపి హయంలోని హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్ట్ పురుడు పోసుకుందని తెలిపారు. గతంలో కుప్పంకు నీరు తరలిస్తుంటే వైసీపీ నాయ కులు దీక్ష చేశారని, జగన్ నియోజకవర్గమైన పులివెందులకు సైతం నీటిని తరలించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక తలుపులు మండలానికి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 3600 క్యూసెక్కుల నీటిని అందజేసే అతిపెద్ద ప్రాజెక్టు అని, 2000 కోట్లతో లైనింగ్ పనులు చేపట్టామన్నారు. గతంలో చెరు వుల కట్ట పనులు చేశామని, జీవోలో లేనప్పటికీ కదిరి రూరల్ పరిధిలోని పట్నం, ముత్యాల చెరువు, కాలసముద్రం చెరువులకు నీటితో నింపామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే గాండ్ల పంట మండలానికి సైతం మీరు అందజేయ డానికి డిపిఆర్ సైతం సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికా రులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గాండ్లపెంట మండలా నికి సైతం త్వరలోనే నీటిని



అందిస్తామని పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గంలో 200 కోట్లు ఖర్చు చేసి లైనింగ్ పనులు చేపట్టామన్నారు. అలాగే కదిరి పట్టణా నికి నీటిని తరలించేం దుకు గతంలోనే జీవో జారీ చేసినప్పటికీ నేటికీ పనులు కాలే దని, జిందాల్ కంపెనీ కాంటాక్ట్ దక్కించుకుందని, త్వరలో ఆ కంపెనీ పనులు చేపట్టనుంది అన్నారు. కాలువ పనుల విషయంలో రైతాంగ సమస్యల పరిష్కా రానికి చొరవ తీసు కోవాలని దానికి నాయకులకు సూచించామని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల పట్ల ప్రజా ప్రతినిధిగా తనకు చిత్తశుద్ధి ఉందని , నియోజక వర్గంలోని చెరువుకు నీరు అందించాలన్న సంకల్పంతో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, జనసేన ఇన్చార్జ్ భైరవప్రసాద్, టిడిపి నాయకులు బాహావుద్దీన్, ఇరిగేషన్ శాఖ అధికా రులు, కూటమి నాయకుల పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైన ఓల్డ్ బాలాజీ స్కూల్ విద్యార్థులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : నెల్లూరు జిల్లా కావలి లో ఈ నెల 16, 17 వరుకు జరిగిన రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీలో మండల కేంద్రంలోని పాత బాలాజీ పాఠశాల విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించారు. సెప్టెంబర్ నెలలో మధ్య ప్రదేశ్ భూపాల్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు సైతం ఓల్డ్ బాలాజీ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పేర్కొన్నారు. డిడిఎస్ఎస్ 1ఐ60 ( గోల్డ్ మెడల్)ఎస్. తహీర్, డి. జీవన్ , సుదీప్, 4ఐ30 (గోల్డ్ మెడల్ ) డి.జయ సూర్య, డి. జీవన్, ఎస్ .తహీర్ బి. రూపేష్ గోల్డ్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే సింగల్ బౌన్స్( బ్రంజ్ మెడల్ ) బి. పవన్ కుమార్ నాయక్, డబుల్ (బ్రంజ్ మెడల్) డి. జయ సూర్య పతకాలు సాధించడం జరిగిందన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించడంతోపాటు జాతీయస్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడంపై కరస్పాం డెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేశారు.

## అధ్వాన స్థితిలో గోవిందరాయుని పేట గ్రామ రహదారి.!



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని గోవిందరాయునిపేట గ్రామ రహదారి చాలా అధ్వాన స్థితిలో వుంది. గత ప్రభుత్వంలో ఆ గ్రామానికి తారు రోడ్డు వేయడానికి రహదారి అంతా కంకర తోలి తార వేయకుండా అలాగే వదిలేసారు. కనీసం కూటమి ప్రభుత్వంలో అయినా తార వేస్తారనుకుంటే అలాంటి చర్యలేమి చేపట్టడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో రహదారిన నడవాలంటే నరకం చూడాల్సిన పరిస్థితి ఎర్పడిందని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్న గ్రామీణ ప్రాంతాల అభివృద్దినే తమ ధ్యేయమనీ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. అయితే అవన్ని కాగితాలకే పరిమిత మవుతున్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సమస్యను ఎన్నోమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన ఏటువంటి ప్రయోజనం లేదని గోవిందరాయనిపేట గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. .ప్రధాన రహదారి నుండి ఒక కిలోమీటర్ దూరం కూడా లేని తమ రోడ్డుకు గుళక కంకర వేసి పైన తారు రోడ్డు వేయడం మరిచిపోయినట్లున్నారని వెంటనే స్పందించి తమ గ్రామ రోడ్డుకు తార వేయాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రెండు బైకులు ఢీ - ఇద్దరు మృతి



కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండలం మైలేపల్లి గ్రామ సమీ పంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. కొత్తచెరువు మండలం మైలేపల్లి గ్రామ సమీపంలో ఆది వారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురె దురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కొత్తచెరువు మండలానికి చెందిన మంజానాథ్ (22), కొత్తచెరువు మండలం, వేములేటిపల్లి గ్రామ నివాసి అయిన నాగరాజు (50) ఇరువురు అక్క డికక్కడే మృతి చెందారు. మృత దేహాలను పోస్టు మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు లు తెలిపారు. ప్రజలు రహదారులపై వాహనాలు నడిపేట ప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వేగం నియంత్రణలో ఉంచా లని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు పోలీస్ శాఖ పేర్కొ న్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా జ్యోతులు బాణాలు



రామగిరి మేజర్ న్యూస్: ప్రతి ఏటా కృష్ణాష్టమి సందర్భంగా రామగిరి మండల కేంద్రంలో రెండు రోజులపాటు వేడుకలను జరుపుకుంటారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని యాదవులందరూ కలిసి జ్యోతులు బాణాలతో కృష్ణుడికి సంబరాలు చేసుకున్నారు. శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు చేతులు బాణాలతో ఊరేగింపుగా వెళ్లి శ్రీకృష్ణునికి ప్రసాదాన్ని సమర్పించారు. కృష్ణాష్టమి సందర్భంగా చిన్న పిల్లలందరూ శ్రీకృష్ణుని వేషధారణతో పులకించిపోయారు. కేరింతలు కొడుతూ సంబరాలు చేసుకున్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పంపనూరులో గల సుబ్రమణ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ, రామ లాలిత్య శిష్య బృందం 15మందిచే కూచిపూడి, నాగిని నాట్యం, కుంభ జ్యోతి నాట్యం, కోలాటం లాంటి నృత్య ప్రదర్శనలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఆలయ కమిటీ వారు గురువులను శిష్యులను ఘనంగా శాల్వాలతో సత్కరించారు. గురువు బాబు బాలాజీ మాట్లాడుతూ మాకు ఇటువంటి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు కూడా ప్రతి ఒక్కరు అందించాలని వారు తెలిపారు.

## బస్టాపులు వద్ద మహిళా ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: శ్రీ శక్తి పథకం అమలు కారణంగా పెరిగిన మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం, భద్రత నిమిత్తం ప్రభుత్వం ప్రతి బస్టాప్ వద్ద రక్షణ, మౌలిక వస తుల కల్పన చేపట్టా లని మహిళలు కోరారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన శ్రీ శక్తి పథకాన్ని ఆగస్టు 15 నుండి ప్రారంభించడం జరిగింది, మహిళలపై ఆర్థిక భారం పడకుం డా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఈ కార్య క్రమం అమలు చేయడంజరుగుతోంది. ఈ పథకాన్ని సద్వి నియోగించేసుకుంటూ పెద్ద ఎత్తున మహిళలు ప్రయాణాలు చేయడం ప్రారంభించారని, బస్సులు కిక్కిరిసి రావడంతో మహిళలు బస్టాపుల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, ప్రతి బస్టాప్ వద్ద షెల్టర్లు లేకపోవడంతో చిన్నారులు, వృద్ధ మహిళలు గాలివానలకు ఎండా వానలకు గురికావాల్సి వస్తుందని, పెద్ద ఎత్తున మహిళలు చేరడంతో చోరులు తమ చేతివాటం చూపే ప్రమాదం ఉందని, మహిళల భద్రత రక్షణ సౌకర్యార్థం ప్రతి బస్టాప్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు, షెల్టర్లు ఏర్పాటు చేయాలని పోలూరు మహిళలు కోరారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకం ప్రారం భించడానికి ముందు ఆర్టీసీ సిబ్బంది బస్టాపుల వద్ద గల సౌకర్యాలను, వసతు లను, అవసరమైన వాటిని గుర్తించడానికి సర్వే నిర్వహించడం జరిగింది. వీటిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. మహిళల భద్రతా సౌకర్యాలు నిమిత్తం ప్రతి బస్టాప్ వద్ద షెల్టర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్

## - సీజన్ - 2 టీ-షర్ట్స్ ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

## - ఎన్డీఏ కార్యాలయంలోనే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా త్వరలో ప్రారంభం కానున్న అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 టీ- షర్టులను మంత్రి ఆవిష్కరించారు. క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం, ఐకమత్యం పెంపొందుతాయని, యువత చురుకుగా క్రీడలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ ను గత సంవత్సరం విజయవంతంగా నిర్వహించినట్లు మంత్రి గుర్తు చేశారు. అదేవిధంగా రెండో సీజన్ను మరింత విస్తృత స్థాయిలో, ఎక్కువమంది యువత పాల్గొనేలా, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా నిర్వహించాలని తెలిపారు.

**చెక్కులు పంపిణీ :** మంత్రి సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) ద్వారా లబ్ది పొందిన 31 మంది అనారోగ్య బాధితులకు రూ. 15,13,747/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా వైద్య సహాయం అందుతున్నదని అన్నారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి సహాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మతం, కులం, రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యమని స్పష్టం చేశారు. అలాగే పేదలకు ఎప్పుడైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, క్రికెట్ కోచ్ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ, లీలావతి, శ్యామ్ రావు, మైనార్టీ నాయకులు నబి రసూల్, అనిల్, నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో

# ఉచిత మోకాళ్ల శస్త్రచికిత్సలు

## - సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్



**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నుండి మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న 25 మంది రోగులను బెంగళూరులోని వైదేహి ఆసుపత్రికి పంపే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సును జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, రోగులకు శస్త్రచికిత్స ఖర్చులు సహా అన్ని వైద్య సదుపాయాలను సంస్కృతి సేవా సమితి ట్రస్ట్ భరిస్తుందని వెల్లడించారు. సేవ చేయడం ద్వారానే మనిషి జీవితానికి నిజమైన సార్థకత లభిస్తుంది. అవసరమైన వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మోకాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతు న్న కుటుంబాలకు ఈ ప్రయత్నం ఒక కొత్త ఆశను కలిగిస్తుందని, రోగులు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవితం వైపు అడుగులు వేస్తారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైదేహి ఆసుపత్రి డాక్టర్లు సంజయ్, పవన్, లోకేష్ భరణి, సుంకేష్, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్ర, పోతుకుంట రాజు, ఉట్ల నరేంద్ర, భక్తవత్సలం, భాస్కర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండుమలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమివేడుకలు

### - హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుండుమల గ్రామంలో ఆదివారం వేణు గోపాలస్వామి ఆలయంలో గ్రామస్తులు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ శుభ కార్యక్రమానికి మాజీ ఎమ్మె ల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారిని గ్రామం లో ఊరేగింపుగా తీసుకె ళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహి ళలు, భక్తాదులు పాల్గొన్నారు.



# ముగిసిన శ్రీ వెన్న ముద్దల వేణుగోపాల స్వామి జన్మాష్టమి వేడుకలు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కోట, బ్రాహ్మణ వీధిలో వెలిసిన శ్రీ వెన్న ముద్దల వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 16, 17వ తేదీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి, రుక్మిణీ కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు శేషగిరిరావు, కార్యదర్శి నాగరాజు, ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు శేషసాయి, కార్యదర్శి వెంకటరమణ, ధార్మిక జ్ఞాన ప్రకాశం పాలకమండలి శేషగిరిరావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ శ్రీకృష్ణునికి అభిషేకములు, పూజలు, గోవింద పట్టాభిషేకం, ఉయ్యాల ఉత్సవం, తదితర కార్యక్రమాలు వేదమం త్రాలు మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు నిర్వహించారు అని తెలిపారు. చివరి, రెండవ రోజున వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ రుక్మిణి కళ్యాణ మహోత్సవ వేడుకలను అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతపురం వాస్తవ్యులు నారావతుల విజయకుమార్, ఆలయ అర్చకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత అభిషేకములు పూజలు నిర్వహించారు. రుక్మిణి కళ్యాణోత్సవం యొక్క అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీకృష్ణ భగవానుల విగ్రహ దాతలుగా బండారు రత్నమ్మ బండారు శ్రీనివాసులు, దుప్పిణీదేవి విగ్రహ దాతలుగా మధురిమ,



ప్రవీణ్ కుమార్లు (యు ఎస్ ఏ) కళ్యాణోత్సవ దాతలుగా బం డారు రత్నమ్మ బండారు శ్రీని వాసులు దంపతులు నిర్వహిం చారు. అనంతరం అన్న సంత ర్పణ దాతలుగా కీర్తిశేషులు గంజికుంట రంగనాయకులు, సతీమణి కీర్తిశేషులు విజయలక్ష్మి జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు గంజికుంట శ్రీధర్ బాబు గంజికుంట కిషోర్ బాబులు వ్యవహరించారు. అనంతరం దాతల పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తాదులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం పలువురు టిడిపి మైనార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వస్తున్న రోగులకు, అదేవిధంగా వారి సంరక్షకుల ఆకలి తీర్చడానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్ఫూర్తి తో మా వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.డి.ఎస్.ఇందాద్,మహబూబ్ బాషా, ఏం.డి.ఎస్. అమన్, బండ్ల పల్లి హసీబ్, అక్బర్, సాదిక్, యాసిన్, శామీర్, రెహ్మాన్, సుహెబ్, ఉజేఫా పాల్గొన్నారు.

## వైబి హళ్లి పంచాయతీలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్,ఎల్, ఈరలక్కప్ప,రాష్ట్ర కార్యదర్శి వైసీ.గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మడకశిర మండలం వైబి హళ్లి పంచాయతీలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి మడకశిర రూరల్ అబ్జర్వర్ మధుమతి రెడ్డి పాల్గొన్నారు. మరియు రాష్ట్ర వక్కలిగా అనుబంధ విభాగాల అధ్యక్షులు రంగే గౌడ్,రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు సత్యనారాయణ,మడకశిర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టియన్ మైనార్టీసీల అధ్యక్షులు నరసింహ,బూత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున గౌడ్,ఎంపీపీ కవిత సత్యనారాయణ,మాజీ మార్కెట్ యార్డ్ చేర్మెన్ జయపదమ్మ హనుమంతు, కదిరేపల్లి సర్పంచ్ మూర్తి,మెలవాయి సర్పంచ్ రంగనాథ్,స్థానిక ఎంపీటీసీ,పట్టణ ఉపాధ్యక్షులు గోపి,సోషల్ మీడియా కోకన్వీనర్ నగేష్,సీనియర్ నాయకులు వైసీ,బాలకృష్ణారెడ్డి,జిల్లేడు గుంట మంజునాథ్, నాగభూషణ్ రెడ్డి,టీడీపల్లి రంగనాథ్,నరేష్ రెడ్డి,ధను,మల్లి నాయకనహల్లి బాలు, దొడ్డయ్య, గుర్రపుకొండ రాజశేఖర్, నాగభూషణ, లక్ష్మీనారాయణ, తురక వాండ్లపల్లి రవికుమార్,యువ నాయకులకు మంజునాథ్, దేవరాజు,అశ్వత, రాఘువేంద్ర, ఎంపీటీసీ లు సర్పంచ్ లు స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ఉమా జయంతి వేడుకలు



అమడగూరు, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. అనంతరం మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మాట్లా డుతూ పుట్టపర్తి మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి ఆమడగూరు మండ లానికి ఎన్నో సేవలు చేశారు. స్కూల్స్, హాస్పిటల్, వసతి గృహాలు, కళాశాల ఏర్పాటు చేయించా రన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా సిసి రోడ్లు వేయిం చారు. నిరుపేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక సహాయం చేశారన్నారు. రాష్ట్ర అర్బన్ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ కాలే నాయక్ మాట్లాడుతూ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్ట పర్తి మాజీ పల్లె రఘునాథ్ రెడ్డి భార్య పల్లె ఉమా జయంతినీ టిడిపి పార్టీ కార్యా లయంలో ఘనంగా జయంతి వేడుక నిర్వహిం చారన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా పేదలకు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాజారెడ్డి, రాజారెడ్డి, శ్యాంబాబు నాయుడు, గోవింద నాయుడు, రామ చంద్ర రెడ్డి, కుమార్ రెడ్డి, కొచ్చెరువు మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ నంజప్ప, తుమ్మల రెడ్డి , రామంజి, వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు దొనకొండ రమణ, చిన్నప్ప, రాజారెడ్డి, సర్పంచ్ షబ్బీర్ లు పాల్గొన్నారు

## గ్రామ ప్రజలకు ఉపాధి కల్పిస్తు, ఆదర్శంగా నిలుస్తున్న రైతు నంజుండప్ప.



గుడిబండ మేజర్ న్యూస్: మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు నంజుండప్ప తమ గ్రామ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ, పేద కుటుంబాలకు ఆదుకుంటున్న వ్యక్తిగా గ్రామంలో ఆయన నిలిచారు. వివరాల్లోకెళ్తే రాళ్లపల్లి గ్రామానికి చెందిన నంజుండప్ప గత కొన్ని సంవత్సరాల నుండి వేప విత్తనాలను ఇతర గ్రామాల ప్రజల నుండి కొనుగోలు చేస్తూ, వాటిని శుద్ధి చేసి ఇతర ప్రాంతాల వ్యాపారులకు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ వ్యాపారంలో తనకు లాభం అంతంత మాత్రమే ఉన్నప్పటికీ గ్రామంలోని పలు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ, గ్రామంలో ఆదర్శంగా ఆయన నిలుస్తున్నారు. . తాను ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ వ్యాపారం చేస్తూ, గ్రామ ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నానని మాలాంటి వాళ్ళకి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు.

# జిల్లా కేంద్రం మార్పుపై అన్ని పార్టీలు స్పందించాలి

**– ఏఐసీసీ సభ్యులు కోటాసత్యం..**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా ఉన్న పుట్టపర్తిని హిందూపురం కు మార్చనున్నారని జరుగుతున్న ప్రచారంపై అన్ని పార్టీల నాయకులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ పుడా ఛైర్మన్, ఏఐసీసీ సభ్యులు కోట సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాను చేయాలన్న డిమాండ్ తో శ్రీ సత్య సాయి బాబా సోదరులు ఆర్ వి జానకి రామయ్య తో పాటు స్థానికులు ఎప్పటినుంచో ఈ ప్రాంత వాసులు పోరాటాలు చేయగా, మూడేళ్ల క్రితం జిల్లా సాకారం అయిందన్నారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కోరిక మేరకు జిల్లా కేంద్రం హిందూపురం కు తరలిపోతుందన్న ప్రచారంపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు మధ్యలో పుట్టపర్తి పట్టణం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కలిగి ఉందని, భూ వనరులతో పాటు బస్సు, రైలు, విమానయాన సౌకర్యాలు పుట్టపర్తికి ఉన్నాయన్నారు. అన్ని వనరులు ఉన్న పుట్టపర్తి కేంద్రాన్ని కాదని కర్ణాటక రాష్ట్ర సరిహద్దున కల హిందూపురం ను జిల్లా కేంద్రం చేస్తే కర్ణాటక రాష్ట్రంలోని పట్టణాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. శ్రీ సత్యసాయి బాబా వల్ల ప్రపంచ పటంలో పుట్టపర్తి కి ఒక స్థానం లభించిందని, మూడేళ్ల క్రితం ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లాను మార్చాలనే ప్రయత్నం చేయడం సరైనది కాదన్నారు. జిల్లా కేంద్రం మార్పు చేయాలనే ఆలోచన కేవలం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనన్న విషయం తేట తెల్లమవుతుందన్నారు. హిందూపురం నియోజకవర్గం ను బాలకృష్ణ ఎంతైనా అభివృద్ధి చేసుకోవచ్చునని, బంధు ప్రీతితో తన మాట చెల్లుబాటు అవుతుందన్న భావనతో ఈ ప్రాంత ప్రజల, శ్రీ సత్యసాయి బాబా భక్తుల మనోభావాలను దెబ్బతీయడం సరైనది కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయంగా ఎంతో అనుభవమున్న వ్యక్తి అని, శ్రీ సత్యసాయి బాబా భక్తుల మనోభావాలను, ఈ ప్రాంత ప్రజల ఆశలను వమ్ము చేయరని, జిల్లా కేంద్రాన్ని పుట్టపర్తి నుంచి తరలించారనే అని అపార నమ్మకంతో ఉన్నారన్నారు. ఇదే విషయాన్ని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, మేధావులు మంత్రివర్గ ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లా కేంద్రం నిలుపుకోవడానికి పార్టీల కతీతంగా అందరూ కలిసి కమిటీ వేసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# కోడిపల్లి ప్రీమియర్ లీగ్ టోర్నీ విజేత బజరంగీ బాయ్స్ జట్టు

అగళి మేజర్ న్యూస్ : కోడి పల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో జరిగిన పోటీలో ఆలూడి బజరంగీ బాయ్స్ జట్టు విజేతగా నిలిచింది. అగలి క్రికెట్ క్లబ్ జట్టు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ తీసుకుంది.. ప్రత్యర్థికి ఆరు ఓవర్లలో 4 వికెట్లను కోల్పోయి 83 పరుగుల లక్ష్యాన్ని అందించింది. తరువాత బ్యాటింగ్ కు దిగిన ఆలూడి భజరంగి బాయ్స్ జట్టు 2 వికెట్లను కోల్పోయి ఒక బాల్ మిగిలి ఉండగానే 89 రన్ లను కొట్టి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అగలి క్రికెట్ క్లబ్ మూర్తి, అగలి, బెస్ట్ బ్యాట్స్ మెన్ ఆలుడి సురేష్ అలూడి బజరంగీ బాయ్స్ జట్టు నిలిచారు. ఫైనల్ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కృష్ణ నిలిచారు. ఆలూడి బజరంగీ బాయ్స్ విజేతగా నిలిచి కప్ తోపాటు 30 వేల నగదు,షీల్డ్ ను పొందారు. అగలి క్రికెట్ క్లబ్ రన్నర్స్ కు కప్ తో పాటు 15వేల నగదు బహుమతిని అందించి సత్కరించారు. తృతీయ బహుమతిని రామాపురం వారియర్స్ జట్టుకు కప్ తో పాటు పదివేల రూపాయలు నగదు బహుమతిని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఆర్గనైజింగ్ బాడీని అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువత ప్రతిభకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోడిపల్లి కామరాజు, ఆర్గనైజర్లు గోవిందరాజు,మూర్తి, రవి, హరీష్ గుండురావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లన్నీ గుంతల మయమై ప్రమాదాలకు నిలయమైన పట్టించుకోరా.? : సిపిఎం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని ప్రధాన రోడ్లు గుంతలమయమై .. అధ్వాన స్థితికి చేరుకొని ప్రమాదాలకు నిలయంగా మారినా.. పాలకులు, అధికారులు పట్టించుకోరా అని సిపిఐ నగర కార్యదర్శి వి. రామిరెడ్డి విమర్శించారు. నగరంలోని తిక్క రంగయ్య స్వామి గుడి నుండి తపోవనం వెళ్లే దారిని మరమ్మతులు చేపట్టాలని, రిషిత పబ్లిక్ స్కూల్ దగ్గర ఇరుకుగా, పాడైపోయిన బ్రిడ్జి స్థానంలో క్రొత్త బ్రిడ్జిని నిర్మించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని నడిమి వంక క సైడ్ వాల్ నిర్మించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 18, 19, 20 చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం నగరంలో ప్రచారం నిర్వహించారు. స్థానిక శాంతినగర్ నుండి తపోవనం వరకు ప్రజలకు సిపిఎం నాయకులు కరపత్రాలు పంచుతూ వివరించారు. రామిరెడ్డి మాట్లాడుతూ నగరంలోని నడిమి వంక సైడ్ వాల్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో చిన్నపాటి వర్షాలు వచ్చిన ఇళ్లల్లోకి నీరు వస్తున్నదని తెలిపారు .గత రెండు సంవత్సరాల క్రితం ఎప్పుడూ లేనంత అనంతపురం నగరంలో వరద వచ్చినప్పుడు ఎన్ని ఇండ్ల ల్లోకి వరద నీరు వచ్చినదో ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. ఇంత ఆర్థిక నష్టం జరిగిన సైడ్ వాల్ నిర్మించడంలో పాలకులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు వెంకటనారాయణ,వలీ ,రాజు, జీవ ,గఫూర్, ఇస్మాయిల్ , రాముడు, ముసలప్ప, వీరన్న, రామాంజనే యులు ,పాల్ జైకర్ ,సలీం,సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.



## చైర్మన్ లక్ష్మీనారాయణకు జీవో పత్రాన్ని అందజేసిన మాజీ ఎమ్మెల్సీ



మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నామినేటెడ్ పదవులలో భాగంగా రాష్ట్ర కుంచితిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ గా లక్ష్మీనారాయణ పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చైర్మన్ లక్ష్మీనారాయణకు జీవో పత్రాన్ని అం దచేసి శుభాకాంక్షలు తెలిపారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పట్టణ కన్వీనర్ నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సైని విధుల నుంచి తొలగించినందుకు ఎస్పీకి ధన్యవాదాలు



తనకల్లు, మేజర్ న్యూస్ :పట్నం ఎస్సై విధుల్లో నిర్లక్ష్యం, అనుచిత ప్రవర్తన ఆరోపణలపై కఠిన చర్యలు తీసు కొని విధుల నుంచి తొలగించినందుకు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరు గంగులయ్య కృత జ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ తీసుకున్న తక్షణ చర్య సమాజానికి న్యాయం జరిగేలా ఉందని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుం డా ఇతర అధికారుల కు కూడా ఇది ఒక హెచ్చరిక అవుతుం దని అభిప్రాయ పడ్డారు. కమిటీ సభ్యులు ఎస్పీ ధైర్యవం తమైన నిర్ణయానికి అభినందనలు తెలుపుతూ ఎల్లప్పుడు ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అన్యాయం జరిగితే కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# శనగలపై మార్కెట్ ఫీజు రాయితీ కల్పించండి

## - మంత్రి సత్యకుమార్‌ను కోరిన దాల్, ఫ్రైడ్‌గ్రామ్ మిల్లర్స్ అసోసియేషన్
## - మార్కెట్ ఫీజు సమస్యపై అచ్చెన్నాయుడుతో చర్చిస్తానన్న మంత్రి సత్య కుమార్ హామీ

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శనగలపై మార్కెట్ ఫీజు విషయంపై మంత్రి అచ్చం నాయుడు తో మాట్లాడి పరిష్కార మార్గాన్ని చూపుతామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. రాయలసీమ దాల్ ఫ్రైడ్‌గ్రామ్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని కలిసి ముఖ్యమైన వినతి పత్రాన్ని సమర్పించారు. రైతుల దగ్గర నుంచి లేదా మార్కెట్ యార్డ్ వెలుపల శనగలను కొనుగోలు చేసే సందర్భంలో మార్కెట్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తి , పశువుల మార్కెట్ చట్టం, 1966 ప్రకారం, మార్కెట్ యార్డ్‌లో జరిగే లావాదేవీలకు మాత్రమే మార్కెట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని. కానీ ప్రస్తుతం మార్కెట్ కమిటీలు, రైతుల పొలాల్లో లేదా గిడ్డంగుల్లో కొనుగోలు చేసిన శనగలపై కూడా మార్కెట్ ఫీజును వసూలు చేస్తున్నాయి. ఇది చట్ట విరుద్ధమే కాకుండా రైతులకు మరియు మిల్లర్లకు ఆర్థిక భారాన్ని మోపుతోందని వారు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, కేరళల్లో ఇలాంటి కొనుగోళ్లపై ఫీజు రాయితీ కల్పించిన విషయాన్ని కూడా ప్రతినిధులు గుర్తు చేశారు. ఒక్కో దాల్ మిల్‌లో కనీసం 50 మంది



కార్మికులు పనిచేస్తున్నారని, ఫీజు రాయితీ ద్వారా రైతులు, మిల్లర్లు, కార్మికులు అందరూ లాభపడతారని వారు వివరించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందిస్తూ, రైతుల సమస్యల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల దృక్పథం కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసే సందర్భంలో అనవసరమైన రుసుములు విధించడం చట్టపరం గానూ సరికాదని, ఇటువంటి సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని ఆయన స్పష్టంచేశారు. అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో చర్చించి, అవసరమైతే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. రైతులకు అన్యాయం జరగకుండా, మిల్లర్లకు అనవసర భారం పడకుండా తగిన మార్గదర్శకాలు రూపొందించేలా మేము చర్యలు తీసుకుంటాం అని మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. దీనివల్ల రాష్ట్రంలోని వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని, మిల్లర్లకు ఉపశమనం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి. సుబ్బయ్య, కొండ వెంకటనారాయణ, తలుపుల సురేంద్రనాథ్, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# వలస గ్రామంలో స్త్రీ శక్తి ఉచిత బస్సు సంబరాలు

అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 17: మండల పరిధిలోని వలస గ్రామం నందు పంచాయితీ కన్వీనర్ బిఎస్ నాగరాజు, మాజీ సర్పంచ్ డీలర్ రాధాకృష్ణ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్త్రీ శక్తి ఉచిత బస్సు సంబరాలు ఘనంగా నిర్వహించారు. హిందూపురం డిపో వయ్యా వి అగ్రహారం ఆర్టీసీ బస్సుకు పూలతో అలంకరణ చేసి స్త్రీ శక్తి పథకం సంబరాలను ఆదివారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ టిడిపి మండలకన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, దివాకర్ రెడ్డి లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి అగ్రహారం వరకుమహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా



అమరాపురం, మడకశిరకు వెళ్లే కార్యక్రమాన్ని కూటమి నాయకులు ప్రారంభించి స్వీట్లు పంచారు. అదేవిధంగా చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం మహిళలకు ఎంతో ఉపయోగకరమన్నారు. వలస గ్రామం నుండి మహిళలు వి అగ్రహారం వరకు వెళ్లి వస్తూ బస్సులో జై చంద్రబాబు జై ఎమ్మెస్ రాజు జై జి టి ఎస్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.



# భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఆదివారం మండల పరిధిలోని మద్దన్నగారిపల్లిలో గ్రామ పెద్దలు, పలువురు ప్రజాప్రతినిధుల, యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ధర్మ పరిరక్షణ, ప్రపంచ మానవాళి ధర్మబ ద్ధంగా జీవించడానికి, అధర్మం పెరిగి, అశాంతి ప్రబలిన వాటిని అరికట్టడానికి శ్రీకృష్ణుడు మానవ రూపుడై ధర్మాన్ని రక్షించి, భవిష్యత్ తరాలకు మార్గద ర్శంగా నిలవడానికి ప్రపంచ మానవాళికి, భూత, భవిష్యత్, వర్తమాన కాలానికి మార్గదర్శకంగా నిలిచేలా భగవ ద్గీతను ప్రపంచానికి శ్రీకృష్ణుడు అందించాడనీ, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచాడని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మవర్తన కలిగి ఉండాలని, అధర్మం వైపు నిలచిన శిక్ష తప్పదని శ్రీకృష్ణుడు చాటడం జరిగిందన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలలో కృష్ణాష్టమి వేడుకలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ముద్దన్న గారిపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలను చేపట్టడం ఆనవాయితీ అన్నారు. దీనికోసం గ్రామంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శ్రీకృష్ణుని కొలువై ఉంచి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆదివారం నిర్వహిం చిన వేడుకలలో ప్రతి ఇంటా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించడం జరిగిందన్నారు. ఆదివారం నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలలో తెలుగుదేశం పార్టీ కష్టాలు ఇంచార్జ మనోహర్, సీనియర్ నాయకులు నరసింహ యాదవ్, ధర్మవరం మాజీ జడ్పిటిసి రామాంజనేయులు, గంగాధర యాదవ్, కృష్ణ యాదవ్, నరేంద్ర యాదవ్, గంగాధర్ యాదవ్, బాలరాజు యాదవ్, నాగిరెడ్డి యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేరెడ్డిపల్లి గుడిలో సంస్కృత శాసనం గుర్తింపు

గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మేరెడ్డిపల్లి శ్రీ వేణుగోపాలస్వామి గుడిలో సంస్కృత శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. విజయనగర సామ్రాజ్య కాలం తొలినాళ్ళకు చెందిన శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధి ముఖ మండపంలోని ఒక స్తంభంలో "శ్రీ గోపాలకృష్ణా యనమః శ్రీ" అనే ఏకవాక్య సంస్కృత శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు విలేకరులకు వివరించారు. సుందరమైన వేణుగోపాలస్వామి కొలువైన గర్భగుడి ముందు గల ముఖ మండపంలో నాలుగు స్తంభాలు శిల్పాలంకృతమై ఉన్నాయి. అందులో ఎడమవైపున గల మొదటి స్తంభంలో నరసింహ స్వామి శిల్పం కూర్చున్న విధంగా మలచారు. కింది వైపున శ్రీ మహావిష్ణువు శంఖు చక్ర గదాధరుడై నిలబడుకొని



భక్తులకు అభయమిస్తు న్నాడు. నరసింహ విష్ణువు శిల్పాల మధ్య సంస్కృత శాసనం ఉంది. శాసనం నంది నాగరి లిపిలో ఉంది. శాసన లిపిని బట్టి సంగమ వంశానికి చెందిన ఒకటో దేవరాయలు లేదా రెండో దేవరాయలకు సంబంధించిన శాసనమై ఉండవచ్చునని మైనాస్వామి పేర్కొన్నారు. వాస్తవానికి మేరెడ్డిపల్లి చెరువు నిర్మాణం మరియు నీటి సరఫరా కాలువ తవ్వకం పనులను రెండో బుక్కరాయల శాసనం (సామాన్య శకం 1388) వివరిస్తున్నది. అచ్చ తెలుగు శాసనం కరావులపల్లి సుభాష్ పొలం గట్టున ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉంది. ఆ శాసనబండను పురావస్తు శాఖ ప్రదర్శనశాలకు తరలించి భద్రపరచాలని చరిత్రకారుడు విజ్ఞప్తి చేశారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహానికి సహాయం

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతరం ౹౹9 వ వివాహంగా గుంటూరు జిల్లా మేడి కొండ మండలంవేలపర్తి పాడు గ్రామం చెందిన గోపీనాథ్ అనే యువకునికి అనంతపురం జిల్లాకు రాప్తాడు మండలం వరిమడుగు గ్రామానికి చెందిన జయలక్ష్మి అనే యువతితో ఈరోజు గుత్తి రోడ్ లోని విద్యుత్ కళాభారతి కళ్యాణ మండపంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా దేవరకొండ బాలాజీ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో హిందూ సాంప్రదాయ ప్రకారము కళ్యాణం నిర్వహించారు. ప్రస్తుతము వారి కుటుంబానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ ఈరోజు ఉదయం వివాహానికి హాజరై బంగారు,మాంగల్యం, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం ఇతర సామాగ్రిని అందజేసి వివాహం జరిగే విధంగా సహకరించారు. ఈ వివాహానికి రుక్మిణి, డా విజయ సాయి కుమార్ మాతృమూర్తి 50 వేలు, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు జే ఎల్ మురళి వివాహ భోజనాలకి 12 వేలు ఆర్థిక సహాయం అందించారని, ఇప్పటి వరకు 104 వివాహాలు చేశామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ తులసి మొక్కలను రిటర్న్ గిఫ్ట్ గా అందజేశారు నిన్న కృష్ణాష్టమి నాడు 108 కృష్ణ తులసి రామ తులసి మొక్కలతో పూజలు జరిపి వాటిని వివాహముల పాల్గొన్న అతిథులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వధువు,వరుడు తరపున బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

## 21న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా



అనంతపురం, మేజర్ న్యూస్ : రీ వెరిఫికేషన్ లో తొలగించిన అర్హులైన వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని గురువారం 21వ తేదీన అనంతపురం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్ ఎస్. హరినాథ్ రెడ్డి తెలిపారు. అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లను ఈ సంవత్సరం జనవరి నుంచి రి వెరిఫికేషన్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సర్టిఫికెట్లను ఈనెల 10వ తేదీ నుంచి ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న వాళ్ళందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లను ఇస్తున్నారు. ఇందులో ఎంతోమంది అర్హత కలిగిన వారికి సదరం సర్టిఫికెట్లను రిజెక్ట్ చేశారు. మరి కొంతమందికి తాత్కాలిక సదరం సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది. దీని వలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీళ్ళందరి పింఛన్లను ఆపవేయడం జరిగింది. అనర్హుల వికలాంగుల పింఛన్లను ఏరి వేస్తామని, అర్హత కలిగిన ఎంతో మంది దివ్యాంగులను పింఛన్లు ఆపివేసి వారి పుట్టగొట్టడం జరుగుతోంది. అన్ని రకాల దివ్యాంగుల సంఘాలతో పాటు, ఇతర కుల ప్రజా సంఘాలు అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఈ గురువారం 21వ తేదీన, అనంతపురం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది. పింఛన్ రద్దు అయిన వారే కాకోకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చి మన దివ్యాంగుల వాణి ని వినిపించాలని కోరుతున్నాను.

## అనారోగ్యంతో ఎంపీటీసీ భర్త మృతి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండలంలోని సిద్దారంపురం గ్రామ టీడీపీ ఎంపీటీసీ సాకే నాగలక్ష్మి భర్త సాకే నాగేంద్ర అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి లు గ్రామానికి వెళ్లి సాకే నాగేంద్ర మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్ ,మాజీసర్పంచ్ లక్ష్మి నారాయణ , ఎస్ నారాయణ స్వామి , సింగల్ విండో అధ్యక్షులు కేశన్న , సిద్ధారంపురం సాగునీటి సంఘము అధ్యక్షులు కలుగురి పెద్ద శివయ్య పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఇంచార్జి ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది పంచాయతీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహప్ప కూతురు శోభ వివాహ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆయన ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వివర్స్ వింగ్ అధ్యక్షుడు మంజునాథ్, టీడిపల్లి రంగనాథ్, శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం

## - ఏపీయూడబ్ల్యుజే ఆవిర్భావ దినోత్సవంలో యూనియన్ నాయకులు
## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** దేశ, రాష్ట్ర సమాజ శ్రేయస్సులో నాలుగవ స్తంభంగా పిలువబడుతున్న పాత్రికేయ వృత్తిలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీయూడబ్ల్యుజే యూనియన్ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని డ్వామా కార్యాలయ సమావేశ భవనంలో రాయదుర్గం నియోజకవర్గ ఏపీయూడబ్ల్యుజే అధ్యక్షులు కమలాక్షుడు అధ్యక్షతన ఏపీయూడబ్ల్యుజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, యూనియన్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ కుమార్, గౌరవాధ్యక్షులు బోగేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అయూఫ్, ఉపాధ్యక్షులు లింగప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలపతి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత జెండాఆవిష్కరణ చేసి, గౌరవవందనం గావించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా యూనియన్ నాయకులు ఏపీయూడబ్ల్యుజే ఆవిర్భావం, పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పాత్రికేయుల సంక్షేమానికి చేపట్టాల్సిన పథకాల గురించి సభలో వివరించారు. ఇందులో ముఖ్యంగా పాత్రికేయుల హక్కుల సాధనలో భాగంగా అక్రిడిటేషన్, హెల్త్ ఇన్సురెన్స్, ఇంటిస్థలాలు, ఇళ్ళ నిర్మాణాలతో పాటు సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పోరాడుతామన్నారు. ముఖ్య అతిథి మాజీ పాత్రికేయులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో కష్టాల గురించి, వాస్తవాల రూపంలో వార్తలు ప్రచురించడంలో తలెత్తే సమస్యల గురించి నాకు బాగా తెలుసన్నారు. పాత్రికేయులు సమాజ శ్రేయస్సు దృష్ట్యా వాస్తవాల ఆధారంగా వార్తలు రాయాలని సూచించారు. తాను కూడా 14 ఏళ్ల పాటు పత్రికారంగంలో పనిచేశానన్నారు. మీ సమస్యలను ముఖ్యమంత్రితో పాటు సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. వాస్తవాలను రాసి, సమాజ



శ్రేయస్సుకోసం పాటుపడాల్సిన విలేకర్లు, యాజమాన్యం నిర్దేశిస్తున్న అడ్వర్టైజ్మెంట్, పేపర్ చందాల టార్గెట్ల వల్ల జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు రాయడం లేదని మార్కెట్ కమిటీ చైర్మెన్ హనుమంతరెడ్డి అన్నారు. వార్తల సేకరణ, వాటి ప్రచురణతో నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం పాటు పడుతున్న పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీజీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున డిమాండ్ చేశారు. అంతకు ముందు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన సీనియర్ పాత్రికే యులు పరమేశ్వరప్ప మృతి పై పాత్రికేయులు మౌనం పాటించి సం తాపం వ్యక్తం చేశారు. తదనంతరం ఆయన కుటుంబసభ్యులకు యూనియన్ తరపున రూ.10 వేలు, ఎమ్మెల్యే తరపున రూ.10 వేలు మొత్తం రూ.20 వేలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. తదనంతరం సీనియర్ పాత్రికేయులను మెమెంటో, శాలువతో యూనియన్ మరియు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సన్మానించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను కూడా యూనియన్ నాయకులు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం యూనియన్ తరపున సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్, ఐదు మండలాల ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు హాజరయ్యారు.